స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


చరిత్ర తెలుసుకుంటేనే..
**భవిష్యత్ నిర్మాణం**

టీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత



2 లో..


| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 88 | ఆదివారం, 16 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 88 | SUNDAY, AUGUST 16, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## రేషన్‌కార్డు అంటే..
# పేదల ఆత్మగౌరవం

• ఎక్కడికెళ్లినా ఆకలి తీర్చే సాధనం • రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ • గత ప్రభుత్వం చేసి విధ్వంసం నుంచి వికాసం వైపు.. • రాష్ట్రంలో కరవు రావాలని కొందరు క్షుద్ర పూజలు చేస్తున్నరు.. • కేసీఆర్‌రెండుసార్లు సిఎంగా ఉన్నా.. రుణమాఫీ చేయలేదు • అప్పులు లేని రైతులు తెలంగాణలో ఉన్నారని కేంద్రమే చెప్పింది.. • రూ.1000 కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు • సంగారెడ్డి సభలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి • మాజీ ప్రధానులు నెహ్రూ, రాజీవ్‌గాంధీ విగ్రహాల ఆవిష్కరణ

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):

రేషన్‌కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం కాదని, ఈ కార్డు అనేది ఆత్మగౌరవమని సీఎం స్పష్టం చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఆకలి తీర్చే కార్డని చెప్పారు. ఇంది రాగాంధీని ఆదర్శంగా తీసుకొని పేదలకు సంక్షేమా న్ని అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ అన్నారు. సంగారెడ్డిలో తొలుత మాజీ ప్రధానులు నెహ్రూ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు వివేక్ వెంకట స్వామి, దామోదర రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ.. వరి వేసుకుంటే, ఉరి వేసుకున్నట్లే అని నాడు కేసీఆర్ అన్నారని.. కేసీఆర్ మాత్రం వందలాది ఎకరాల్లో వరి పండిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం *మిగతా 2లో..*




## నదీ జలాలపై రాజీలేదు

• సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది • 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి • తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం • రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం • అధికారంలోకి రాగానే 2లక్షల రుణామాఫీ చేపట్టాం • గోల్కొండ కోటపై మువ్వన్నెల జెండా ఎగరేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..

# వికాసం టు వైభవం..

• స్వర్ణాంధ్ర ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం • అమరావతిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు • మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించిన సీఎం • ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు అందించిన ముఖ్యమంత్రి • అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు • జెండా అవిష్కరించి.. ప్రసంగించిన సిఎం చంద్రబాబు • మహిళతో కలసి బస్సులో ప్రయాణించిన ఏపీ సిఎం చంద్రబాబు



అమరావతి, (వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని.. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 80 స్వాతంత్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరాటంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలిదానం, మరెందరో అమరవీరుల ప్రాణ త్యాగం మనకు స్వాతంత్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పని చేద్దాం. హక్కుల్ని, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం ఏ పనిచేసినా దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని, సమాజహితం *మిగతా 2లో..*



## వికసిత భారత్‌కు 'సప్తధార' సందేశం



• దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం • ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం • ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం • ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ • వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ • తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన • పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు • ఎర్రకోట వేదికగా 'సప్తధార' సందేశమిచ్చిన ప్రధాని

న్యూఢిల్లీ: భారతదేశ 80వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశా నిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత', స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యుఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా *మిగతా 2లో..*



## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

• రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల • ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. వి భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.





రూ.1000 కోట్లు ఇచ్చినా..



## జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు

### సంగారెడ్డి సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసల జల్లు

హైదరాబాద్, ఆగస్టు 15 (వార్తా వేదిక సూర్య):

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే నాయకుడిగా జగ్గారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. సంగారెడ్డిలో జరిగిన సభలో ఆయన జగ్గారెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. రాహుల్‌గాంధీ రాముడు అయితే.. ఆయన భక్తుడు హనుమంతుడి మాదిరిగా జగ్గారెడ్డి పనిచేస్తారని సీఎం అన్నారు. రాముడు ఏం ఆదేశిస్తే హనుమంతుడు దానిని పాటించినట్లే.. రాహుల్‌గాంధీ మాటను జగ్గారెడ్డి తూచా తప్పకుండా పాటిస్తారని పేర్కొన్నారు. జగ్గారెడ్డి ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నది రాహుల్‌గాంధీ నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. తనకంటే ఎక్కువగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జగ్గారెడ్డేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా నాయకుడిగా ఆయనకే మొదటి మార్కులు ఇవ్వాలన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు ప్రజలకు, పార్టీకి ఎంతో అవసరమని చెప్పారు. జగ్గారెడ్డిని కోల్పోయిన వారు దురదృష్టవంతులని, ఆయనలాంటి నాయకుడు తమ మధ్య ఉండటం ప్రజల అదృష్టమని సీఎం వ్యాఖ్యానించారు. ''వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు'' అని అన్నారు. ''అక్కకు ఇచ్చేది అక్కకు ఇస్తా.. జగ్గన్నకు ఇచ్చేది జగ్గన్నకే ఇస్తా'' అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. జగ్గారెడ్డి విషయంలో ఏం జరుగుతుందో తనకు కూడా తెలియదని, ఆ నిర్ణయం రాహుల్‌గాంధీ తీసుకుంటారని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## సంగారెడ్డి సభలో రేవంత్ అబద్ధాల ప్రచారం

• కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న పెద్దమనిషి
• మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య):

గత బీఆరఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. సంగారెడ్డిలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశంలో స్వాతంత్య దినోత్సవం రోజునా చిల్లర మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి మరొకరు ఉండరని విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు విడియా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 420 మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన ప్రసంగంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురించి ఒక్క మాటా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. రేవంత్ చేతకానితనం వల్లే సింగూరు ఖాళీ అయిందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లాకు మంచినీళ్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి బాగుపడాలని గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మలన పడేసిందని నిప్పులు చెరిగారు. జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహం ప్రారంభించి ఏడాది అయిందని, ఆ రోజు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలయ్యాయా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ మడేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ నేడు సంగారెడ్డిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెబుతున్నారని ఆగ్రహించారు. నిస్సిగ్గుగా అబద్దాలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆరఎస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే రేవంత్ నియామక పత్రాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎంపీ రాహుల్ గాంధీని పిలిచి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, మాట తప్పినందుకు నిరుద్యోగులకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గన్‌మెన్లు లేకుండా అశోక్ నగర్‌కు వస్తావా? అంటూ ఈ సందర్భంగా *మిగతా 2లో..*



## బేగంబజార్‌లో సినీ నటుడు సోనూసూద్ సందడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

భగత్‌సింగ్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం భారీ తిరంగా బైక్ ర్యాలీని నగరంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రముఖ బాలివుడ్ నటులు సోను సూద్ పాల్గొన్నారు. బేగంబజార్ ఛత్రి చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై సోను సూద్ మాట్లాడారు. బేగంబజార్‌తో తనకు ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని కోరారు. అవసరమైతే ఆదుకునేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో తిరంగా బైక్‌ర్యాలీ నిర్వహించడం, భారీ సంఖ్యలో యువత తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు వికలాంగులకు వీల్ చైర్‌లు, అనాథ విద్యార్థులకు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌సింగ్, అజయ్ అగర్వాల్, రోమల్ సింగ్, దినేష్ యాదవ్, గురుసింది తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షమందితో వందేమాతరం

దమ్ముంటే అడ్డుకోవాలని ఎంఐఎంకు బండి సవాల్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షలాది మందితో సామూహిక వందేమాతరం గీతాలాపన చేయిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం నేతలారా.. దమ్ముంటే అడ్డుకోండని సవాల్ విసిరారు. వందేమాతరం గీతాన్ని అవమానిస్తే 3 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. చట్ట ప్రకారం వ్యవహరించే తమను మతతత్వవాదులంటారా అని మండిపడ్డారు. స్మార్ట్ రేషన్ కార్డులపై సీఎం, మంత్రుల ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయేదని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య హయాంలో రూ.వందల కోట్లతో తయారుచేసిన స్మార్ట్ కార్డులన్నీ నిరుపయోగమయ్యాయని గుర్తు చేశారు. తెలంగాణలో దాదాపు 2 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తోందన్నారు. రేషన్ కార్డులపై మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. కేంద్రం ఇచ్చే బియ్యం వికు అవసరం లేదా అని ప్రశ్నించారు.

## పేదల పెన్నిది మా సర్కార్

స్మార్ట్ కార్డుల పంపిణీలో మంత్రి పొంగులేటి

హనుమకొండ, (వార్త వేదిక సూర్య):

పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్ పాయిలతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు పత్రం కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రతతోపాటు అనేక సంక్షేమ పథకాలకు ఆధారమని పేర్కొన్నారు.

## చరిత్ర తెలుసుకుంటేనే.. భవిష్యత్ నిర్మాణం

టిఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆరఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు.

# రేషన్‌కార్డు అంటే.. పేదల ఆత్మగౌరవం



(మొదటి పేజీ తరువాయి)

రూ.500 బోనస్ ఇచ్చి మరి వడ్లు కొంటున్నామన్నారు. 32 నెలల్లో 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు నిధులు వేశామని చెప్పారు. రెండుసార్లు సీఎం అయినా, కేసీఆర్ రైతు రుణమాఫీ చేయలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు రుణమాఫీ చేశామని సీఎం తెలిపారు. అప్పులు లేని రైతులు తెలంగాణలో ఉన్నారని కేంద్రప్రభుత్వమే చెప్పిందని సీఎం తెలిపారు. 32 నెలల్లో వడ్లు కొని రూ.90 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని, రాష్ట్రంలో యువతకు మాత్రం కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 6 నెలలకు ఒకసారి ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని, నిరుద్యోగులు చదువుకోవాలని కోరారు. నిరుద్యోగులు ఎవరి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చి, ఆదుకునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు.

### విధ్వంసం నుంచి వికాసం వైపు..

కేసీఆర్ చేసిన రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పులకు ఏడాదికి రూ.75 కోట్ల వడ్డీ కడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నామన్నారు. సంక్షోభంలో ఉన్నా సంక్షేమం కొనసాగిస్తున్నామని చెప్పారు. 12 ఏళ్ల బీజేపీ పాలన, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను పోల్చి చూడాలని ప్రజలను కోరారు. ఎల్‌నినో ఉన్నా దేవుడి దయవల్ల కృష్ణా నదిలోకి పుష్కలంగా నీళ్లు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ ఆనందం వ్యక్తం చేశారు. దేవుడి దయ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, ఎన్ని చేతబడులు చేసినా ఏం కాదన్నారు.

### రాష్ట్రంలో కరవు రావాలని కొందరు క్షుద్ర పూజలు చేస్తున్నరు..

తమిళనాడు, కర్ణాటక పోయి మాజీమంత్రి అఘోర పూజలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపైన, మా మంత్రుల పైన చేతబడి చేయిస్తే తట్టుకోగలం. రాష్ట్రంలో కరువు రావాలని, ప్రజలు నాశనం అయిపోవాలని అఘోర పూజలు చేయిస్తున్నారు. మీరు ఎక్కడికి వెళ్లినా సోషల్‌మీడియాలో ఫొటోలు పెడతారుగా, శివముగ్గపోతే ఎందుకు సోషల్‌మీడియాలో ఫొటో పెట్టలేదు?. బావకు మద్దతుగా బామ్మర్ది వచ్చారు. చేతబడి చేసింది కాంగ్రెస్ నేతలపై కాదు, మాపైనే చేశారని బామ్మర్ది చెప్తున్నారు. ఫామ్‌హౌస్‌లో ఉన్న పెద్దాయన అందుకే బయటకు రావట్లేదు. అధికారం కోసం వారు ఎంతకైనా దిగజారుతారు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



## నదీ జలాలపై రాజీలేదు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీపడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు. సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా'గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమురు పూర్తిచేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా Tఉఖాఅని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం అని సీఎం వివరించారు.

# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

కోసం పనిచేయాలి. విద్యార్థి ఆవిష్కరణలతో రైతులు ప్రకృతి సాగుతో, ఉద్యోగి అంకిత భావనతో, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్ లక్ష్యం, మనం రూపొందించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఏపీ దేశానికి బలమైన రాష్ట్రం గా ఎదగాలి. అంతా కలిసి ఐక్యంగా స్వర్ణాం ధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధిద్దాం. దీని కి దృఢమైన సంకల్పం చేద్దాం". అని ముఖ్య మంత్రి అన్నారు పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంచేందుకు 28కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముం దుకు వెళ్తున్నాం. రూ.24 లక్షల కోట్ల పెట్టుబ డులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. దీంతో 11 లక్షల ఉద్యోగాలు వస్తా యి. ఒక ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం రాష్ట్రానికి రావడం మనపై నమ్మ కాన్ని పెంచింది. రెండేళ్లలో ఎఫ్‌డిఐ ఆరున్నర రెట్లు పెరిగింది. గూగుల్ ఏఐ డాటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జెఎస్ డబ్ల్యు స్టీల్, దాల్మియా సిమెంట్, ఎఎం గ్రీన్ అమోనియా, హీరో, రాయల్ ఎన్ ఫీల్డ్, స్వర్ణగిరి గోల్డ్ మైన్ వంటి అనేక ప్రాజెక్టులు వచ్చాయి..95 వేల కోట్ల విలువైన బిపిసిఎల్ వంటి భారీ ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో 36 రోజుల్లోనే ఆమ్నా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం. వన్ ఫ్యామిలీ'వన్ ఎంట్రప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యం. దీని కోసం అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 138 పార్కులకు శ్రీకారం చుట్టాం. సమాజంలో ప్రతీ వర్గానికి న్యాయం జరిగేలా చూస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నాం. నాణ్యమైన విద్యతో విద్యార్థుల భవితకు పునాదులు వేస్తున్నాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో సంజీవని తీసుకువచ్చాం. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకూ రూ.1,631కోట్లు వ్యయం చేసి పేదల్ని ఆదుకున్నాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతిరైతుకూ 20 వేలు అందిస్తున్నాం. పొగాకు, కోకూ, మామిడి రైతులను మద్దతు ధరతో ఆదుకున్నాం. వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీతో సహకారం అందిస్తున్నాం. లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తున్నాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడతాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తాం. ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చేసేలా చెరువులకు యనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తున్నాం. "అని సీఎం వివరించారు. మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వయం బ్రాండ్ పేరిట వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నాం. ఏపీలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వటం ద్వారా పెట్టుబడులు సాధిస్తున్నాం. రెండేళ్లలో రూ. 19,390 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. బీచ్ టూరిజం, టెంపుల్, హోమ్ స్టేలను ప్రోత్సహిస్తున్నాం. ప్రజలకు పాలన దగ్గర చేసేందుకు మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశాం. అన్నమయ్య జిల్లాకు మదనపల్లెను కేంద్రంగా మార్చాం. వారసత్వంగా వచ్చిన ఆస్తులు, భూమిపై హక్కులు కాపాడేలా రెవెన్యూలో సంస్కరణలు తెచ్చాం. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం. ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగాన్ని బలోపేతం చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, నాలా చట్టాన్ని రద్దు చేశాం. నకిలీ మద్యం బ్రాండ్లకు చెక్ పెట్టాం. ఎక్సైజ్ రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రజలే ఫస్ట్ నినాదంతో పీపీపీకి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించాం. రాష్ట్రంలో ఆధ్యాత్మికత ను పెంచేందుకు ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల పవిత్రతను కాపాడేలా చర్యలు చేపట్టాం. ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం అనుసరిస్తున్నాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటాం. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. రాష్ట్రంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఏపీని స్వర్ణాంధ్రగా మారుద్దాం. దేశం గర్వించేలా రాష్ట్రాన్ని నిర్మిద్దాం". అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అంతకు ముందు ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్సీసీ, స్కౌట్స్ విద్యార్థుల కవాతు నిర్వహించి సీఎంకు గౌరవ వందనం సమర్పించాయి. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీఎం పోలీసు మెడల్స్‌ను అలంకరించారు.

### అమరావతిలో తొలిసారి స్వాతంత్ర్య వేడుకలు

మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వర్ణాంధ్ర'2047 థీమ్‌తో వేడుకలు నిర్వహించారు. రాజధానిలో జరుగుతోన్న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు విదుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో బుల్లెట్ ఎస్కార్ట్ చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను చంద్రబాబు సవిక్షించారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం.. మార్చ్ పాస్ట్ నిర్వహించాయి. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.

### మహిళతో కలసి బస్సులో ప్రయాణించిన బాబు

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసు కొచ్చిన స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి నేటితో ఏడాది పూర్తైంది. మహిళల ఆర్థిక సాధికారత కోసం గతేడాది ఆగస్టు 15వ తేదీన 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సందర్భంగా స్త్రీ శక్తికి సంవత్సరం' రెట్టింపైన ఆత్మగౌరవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో బస్సులో ప్రయాణం చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ విదుగా సీఎం క్యాంప్ కార్యాలయం వరకు బస్సులో మహిళలతో కలిసి ముఖ్యమంత్రి ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు తీరు తెన్నుల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళల కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. ఓ మహిళా రైతుతో సంభాషించిన ముఖ్యమంత్రి... ప్రభుత్వం ఇచ్చే పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. చేపలు అమ్ముకునే ఓ మహిళతో సీఎం మాట్లాడారు.

## వికసిత భారత్‌కు 'సప్తధార'

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మడు అంశాల పై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్ప త్తులకు ఆకర్ష ణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెం డవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణం లో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థి క వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందు వులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్ర తను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాదకతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటా సెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపిం చిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాల ని చెప్పారు. అలాగే నెక్ట్స్'జెన్ టెలికమ్యునికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6ఉ సాంకేతికతను దేశంలోని మలమలకూ తీ సుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రె స్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధా న్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు.ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌం టర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇం ధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిర క్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగం గా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడ వ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర'ను ప్రధాని ఆవిష్కరించా రు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరిం చిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమే షన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమి' పర్యాటకా న్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపం చానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

### వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగ ణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవ ర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసు కెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం' ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయా లను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్'ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్ర కోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది.

## సంగారెడ్డి సభలో రేవంత్ అబద్దాల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి సవాల్ విసిరారు. మరోవైపు, రెండేళ్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఎప్పుడూ ఇస్తారో చెప్పాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని ఆ కాలేజీలు, విద్యార్థుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. అలాగే, రైతుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా మడేళ్లలో రూ.14,656 కోట్లు, రూ.14,721 కోట్లు, రూ.14,721 కోట్లు చొప్పున రైతు బంధు ఇచ్చారని పేర్కొన్నారు. 2024'25లో రేవంత్ ఇచ్చింది రూ.5,057 కోట్లేనని మండిపడ్డారు. 2025'26లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.15 వేల కోట్లు రేవంత్ తక్కువ ఇచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సొంత ఊరికి వెళ్లి రుణమాఫీ అయ్యిందో, లేదో అక్కడి రైతులను అడగాలన్నారు. ఆ రైతులు రుణమాఫీ అయ్యిందని చెబితే తాను రాజీనామా చేస్తానని, అవ్వలేదని చెబితే రేవంత్ రెడ్డి రాజీమానా చేస్తారా? అని సవాల్ చేశారు.



## రంగారెడ్డి



## ఆదర్శ కాలనీలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**
మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ టీ. ప్రేమ్ దాస్ గౌడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ టీ. ప్రేమ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ప్రతినిధులు, సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి కాశీగారి యాదగిరి జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**



మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి నగర్‌లో శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో తెలంగాణ పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి కాశీగారి యాదగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు నాయకులు, స్నేహితులు, స్థానికులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు, శ్రీ మార్కండేయ ట్రస్ట్ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జంగమ్మెట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**



జంగమ్మెట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వాహక కార్యదర్శి పార్వతాల రాజేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతాల రాజేందర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యతా విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. సదామణి శంకర్, సాయి ఉదయ్, సాయి యాదవ్, దీపు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ ఆర్కేపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, ఆగస్టు 15(వార్త వేదిక సూర్య)**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపిపిఎస్ ఆర్కేపురం ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్జీటి సయ్యద్ రూహి మాట్లాడుతూ..రేపటి తరానికి పచ్చని భవిష్యత్తును.. సురక్షితమైన దేశాన్ని అందించడమే మన భరతమాతకు ఇచ్చే నిజమైన కానుక.. నవభారత నిర్మాణంలో మనము భాగస్వాములు అవుదామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, సయ్యద్ రూహి, టి. వర్షా తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**
మండల పరిషత్ రాజేంద్రనగర్ పరిధిలోని నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి. ప్రమీల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలనీ పెద్దలు సుధాకర్ గౌడ్, కృష్ణ గౌడ్, దత్త, డాక్టర్ కృష్ణ, రామారావు, మాధవరెడ్డి, యాదిరెడ్డి, ఉపేందర్, కుమార్ యాదవ్, జైపాల్, కొంపల్లి జగదీష్, గోంత్యాల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు ప్రమీల మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత, సమానత్వం వంటి విలువలను అలవర్చుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు కాలనీవాసులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొని అలరించారు. వారి ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను ముఖ్య అతిథులు, కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు జి. భూమత, మహేశ్వర్, యాదమ్మ, లక్ష్మి, ప్రీ-ప్రైమరీ బోధకులు అశ్విని, సంగీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ విగ్రహ పునర్నిర్మాణానికి రూ ఒక్క లక్ష 80 వేల.116విరాళం



### అంబేద్కర్ సంఘం సభ్యులు సర్పంచ్ మునగపాటి నవీన్‌కు అందజేత

**మహేశ్వరం ఆగస్టు 15 వార్త వేదిక సూర్య**
మహేశ్వరం గ్రామంలోని కోట మైసమ్మ విగ్రహ పునర్నిర్మాణానికి అంబేద్కర్ సంఘం సభ్యులు రూ 1,80,00116 . విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్‌కు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ విగ్రహ పునర్నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థికంగా సహకరిస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల ఆకాంక్షల మేరకు ఆలయాన్ని ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టిందని తెలిపారు. "దాతల సహకారంతోనే గ్రామ అభివృద్ధి, దేవాలయాల పునర్నిర్మాణం సాధ్యమవుతుంది. భక్తులు, దాతలు, వివిధ సంఘాలు ముందుకు వచ్చి కోట మైసమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలని" సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి: తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటేధాన్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, కాటేధాన్, శ్రీరాంనగర్, లక్ష్మిగూడ, ఆనంద్ నగర్ ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జీహెచ్ఎంసీ మాజీ ఉమ్మడి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి భావాన్ని చాటుకున్నారు.

కార్యక్రమంలో ఆడీకే జనార్ధన్, పాండు యాదవ్, బుచ్చిరెడ్డి, తలారి చిన్న, ఎల్వీ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, ఎండీ మజార్, అంజమ్మ, లక్ష్మి, రాజేష్, చెన్నమ్మ, గోపాల్ నాయక్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి



### : బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశంలో పల్నాటి యాదయ్య, పుస్తకాల నర్సింగ్‌రావు డిమాండ్

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**
బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం శనివారం రాజేంద్రనగర్ మండల కార్యాలయంలోని ఏఆర్ దేవరాజ్ భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ మండల ఇన్‌చార్జి జే. ఆనంద్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర నియంత్రణ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్నాటి యాదయ్య, పుస్తకాల నర్సింగ్‌రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్షిక బడ్జెట్‌లో 50 శాతం నిధులను బీసీల అభివృద్ధికి కేటాయించాలని కోరారు. పార్లమెంట్, శాసనసభల్లో కూడా బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. జనాభాలో తక్కువ శాతం ఉన్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల బీసీలకు తీవ్ర నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 29వ జీవోను రద్దు చేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం ఉపకోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు బీసీ హక్కుల సాధన సమితి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. రాజేంద్రనగర్ మండల కమిటీ: గౌరవ అధ్యక్షుడిగా జే. ఆనంద్ గౌడ్, అధ్యక్షుడిగా జే. సదానంద గౌడ్, ఉపాధ్యక్షుడిగా గుజ్జరి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా కె. మనోజ్, సహాయ కార్యదర్శిగా కె. మౌనికతో పాటు 15 మందితో కమిటీని ఎన్నుకున్నారు. గండిపేట మండల కమిటీ: అధ్యక్షుడిగా ఆర్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం. గోపాల్‌తో పాటు 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు. శంషాబాద్ మండల కమిటీ: అధ్యక్షుడిగా డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కావలి మల్లేష్‌తో పాటు 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ శంషాబాద్ కార్యదర్శి నరగిరి, గండిపేట కార్యదర్శి మల్లేష్, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జే. విజయ్ ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు, రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు మునేశ్వరి, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, గంగారం, శాలిని, జ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**



కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట జగదీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతా యుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విడం రమేష్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, వర్కల చందు, తిరునగర్ లక్ష్మణ్, మామిడి శెట్టి శ్రీనివాస్, కోట శ్యామ్ కుమార్, ధనంజయ, సురేష్, భాస్కర్, భానుచందర్, శివ, లింగం, విజయ్, సంతోష్ పాల్గొన్నారు.



## నేటి మన స్వాతంత్ర్య సంబరం
### ఎందరో త్యాగవీరుల త్యాగఫలం
### పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

**సికింద్రాబాద్, ఆగస్టు 15(వార్త వేదిక సూర్య)**
బౌద్ధనగర్ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద జగన్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రేపటి తరానికి పచ్చని భవిష్యత్తును.. సురక్షితమైన దేశాన్ని అందించడమే మన భరతమాతకు ఇచ్చే నిజమైన కానుక.. నవభారత నిర్మాణంలో మనము భాగస్వాములు అవుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ కల్లేపల్లి రాజుగారు మంద ఈశ్వర్, బొగా సంజీవ్ కుమార్, మంద మురళి వల్లపు కృష్ణమూర్తి చెరిపల్లి శ్రీకాంత్, పి. శివకుమార్, ఒగ్గు శ్రీధర్ వల్లపు నరసింహ దిండిగళ్ళ, శ్రీకాంత్ చింతకింది మల్లేష్ వైట్ల వెంకటాద్రి ఆమంచ మార్కండేయ గబ్బెట రాజు, స్వర్గం బాబురావు వెల్దండ రాము చింతకింది రాము, ఆమంచ రాము చింతకింది సాయికిరణ్ తిరుమల సంతోష్, జి వెంకటేష్, తౌటం సతీష్, తిరుమల రవి, కె.రాకేష్, శ్యామల శివకుమార్, ఆనందాస్ కరుణాకర్, మంద పాపయ్య, పులి శివ వైట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్ప ఫేజ్-1లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :**



రాజీవ్ గృహకల్ప ఫేజ్-1లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మైలార్ దేవుపల్లి మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ సోదరభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి. ప్రేమ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ధనంజయతో పాటు కాలనీవాసులు జి. తిరుపతి గౌడ్, ఎన్.కె. శంకర్, శరణమ్మ, రాధారెడ్డి, శ్రీనివాస్ నాయక్, జాంగిర్ బాయ్, చంద్రశేఖర్, గాడేపల్లి లక్ష్మణ్, బండారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం: ఏసీపీ

**మహేశ్వరం, ఆగస్టు 15: వార్తా వేదిక సూర్య**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఫ్యూచర్ సిటీ ఏసీపీ జానకి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ జానకి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పోలీసు అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పోలీసు రికార్డుల్లో నమోదైన కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసి పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కావడం ప్రత్యేకమన్నారు. సీఐ, ఎస్‌హెచ్ఓ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలీసు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్, రాఘవేందర్, ధనుంజయ్‌తో పాటు కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య)**



బౌద్ధనగర్ డివిజన్ వారాసిగూడ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశ ఐక్యత, సమగ్రత, శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ... అభివృద్ధి చెందిన, బలమైన, గొప్ప భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం మన వంతు కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, సాయి, సచిన్, యాద క్రాంతి, రామచందర్, రబ్బానీ, రాజు, సంజీవ్, బాబా, కలిం, రాంబాబు, ముజఫర్, భరత్, బిబి.చారి, ఫరిదా, సుజాత, సుమలత, గీత, రేణుక, నందిత, బాబిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 88
ఆదివారం
16 ఆగష్టు 2026



## శివరాంపల్లి వీకర్ సెక్షన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- అంగన్వాడీ కేంద్రానికి రెండు కుక్కర్లను అందజేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్**

రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :

శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి శంకర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌తో పాటు ఎందరో మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి, ఐక్యత, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల అవసరాల కోసం సేవాభావంతో రెండు కుక్కర్లను బండారి శంకర్ అందజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ ఎం. జ్యోతి చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. చిన్నారుల కోసం వంట సామగ్రిని అందజేసిన బండారి శంకర్‌కు అంగన్వాడీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు సంగీత, కాలనీ అసోసియేషన్ నాయకులు పి. వెంకటేష్, రఘుకుమార్, పి. శ్రీనివాస్, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :




80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఐకమ త్యంతో దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు.

## బాకారం జాగీర్ గ్రామంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్**

మొయినాబాద్ ఆగస్టు 15 (వార్తా వేదిక సూర్య)



మండలంలోని బాకారం జాగీర్ గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వెలుగుని వెంకటేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుస్పలత, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి,రాధిక రాఘవరెడ్డి, ఉమారాణి బిక్షపతి గౌడ్,రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, బంధి అనిల్ కుమార్, కొండకల్ల రవి, కొండకల్ల అమృతఎల్లయ్య, కొండకల్ల స్వాతి మహేందర్, దినేశ్ రెడ్డి, మరియు రాఘవరెడ్డి, కొండకల్ల శ్రీకాంత్,బిక్షపతి గౌడ్, జగన్నాథ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, మరియు అంగన్వాడి టీచర్లు,ఆశావర్కర్లు, మహిళా సంఘాలు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలి

**: మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త**

రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో మాజీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి : ఎస్. వెంకటేష్

రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత నాగమణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో, శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల బాబుల్ రెడ్డి నగర్ బొడ్రాయి వద్ద, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు మంచి విలువలు, నైతికత, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని, క్రమశిక్షణతో పాటు పట్టుదల, కృషి ఉంటే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథులు, పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సీలో పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ఎస్. వెంకటేష్



చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, సింహాద్రి, కార్తీక్, అశోక్ కుమార్, సునీల్, రామకృష్ణ, రాజు, ప్రవీణ్, సన్నీ, గురుస్వామి, రామస్వామి, శంకర్, శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బోయ లక్ష్మణ్, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఎంఎస్ కిడ్స్ డేకేర్ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్, పొన్నాల నాగరాజు

కూకట్ పల్లి, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య) :

ఎస్ఎంఎస్ కిడ్స్ డేకేర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విప్రం సాయి తేజ ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆస్బెస్టాస్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేష్, సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్ లను పంచిపెట్టి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆస్బెస్టాస్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేష్, సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడం ఎంత గొప్ప విషయమో, దాన్ని కాపాడుకోవడం కూడా అంతే బాధ్యతతో కూడుకున్నదని వారు అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా, అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తూ దేశ సమగ్రత, సమైక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. యువత దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకేశ్వర్ గౌడ్, నర్సిల్యు, వంశీ గౌడ్, విజయ్ జాదవ్, మనోహర్ తదితరులు పాలుగొన్నారు.

# మైనేని ప్రసన్న జయంతి సందర్భంగా వైద్య శిబిరం

**ఉచిత క్యాన్సర్ పరీక్షలతో ప్రాణరక్షణ**

**బసవతారకం వైద్య బృందంతో 192 మందికి స్క్రీనింగ్**

**వ్యాధిపై అవగాహన పెంచుకోవాలన్న మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్**

కూకట్‌పల్లి, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య) :

క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని సీనియర్ జర్నలిస్ట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్ అన్నారు. తన తల్లి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో శనివారం కూకట్‌పల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. క్యాన్సర్ కారణంగా తన కుటుంబానికి జరిగిన నష్టం మరే కుటుంబానికి జరగకూడదన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భాగ్యనగర్ కాలనీలోని మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ వెనుక ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్య పరీక్షలు కొనసాగాయి. బసవతారకం ఆస్పత్రికి వైద్యులు కళ్యాణ్ చక్రవర్తి, కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు శ్రావణ్ కుమారి, సౌమ్య, అబ్దుల్, అదీబా అలీతో పాటు టెక్నీషియన్లు కలుపుకుని మొత్తం 16 మంది సభ్యులతో కూడిన వైద్య బృందం రోగులకు పరీక్షలు





చేశారు.

**విస్తృతంగా స్క్రీనింగ్, పరీక్షలు**

ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 192 మంది పాల్గొనగా.. వారిలో 87 మంది పురుషులు, 105 మంది మహిళలు ఉన్నారు. వ్యాధి నిర్ధారణలో భాగంగా 61 మందికి ప్యాప్‌స్మియర్, 13 మందికి ఎక్స్-రే, 61 మందికి అల్ట్రాసౌండ్, 40 మందికి మామోగ్రఫీ, ఐదుగురికి సోనోగ్రఫీ పరీక్షలు నిర్వహించామన్నారు. మెరుగైన వైద్యం అవసరమని గుర్తించిన ఏడుగురిని తదుపరి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి రిఫర్ చేశామని తెలిపారు.

**వెయ్యి మందికి అన్నసమారాధన**

వైద్య శిబిరానికి సమాంతరంగా మధ్యాహ్నం ఒంటిగంటకు అదే ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన బసవతారకం వైద్య బృందానికి, అహర్నిశలు శ్రమించిన తన టీం సభ్యులకు రాహుల్ ప్రదీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో స్థానికులు, టీం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## మహదేవపురం వెల్ఫేర్ సొసైటీ ప్లాట్స్ యజమానుల ముఖ్య సమావేశం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య)

ఈరోజు గాజులరామారం మహదేవపురం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహదేవపురం కాలనీలోని సర్వేనెంబర్ 329/4-329/10 లోగల ప్లాట్ యజమానుల సమావేశం నిర్వహించడం జరిగింది, 1967 వ సంవత్సరం నుండి సుమారు 60 సంవత్సరాల రెవెన్యూ రికార్డులు కలిగి ఉండి గత 30 సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్, ఎల్ఆర్ఎస్, బిల్డింగ్ పర్మిషన్, ప్రాపర్టీ టాక్స్ రూపంలో ఇప్పటికే కొన్ని వందల కోట్ల రూపాయలు చెల్లించి ఉన్న ప్లాట్లు గల పట్టా భూములలో రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా ప్లాట్ యజమానులను వేధిస్తుండడంపై సమావేశం నిర్వహించడం జరిగింది,

ఈ సమావేశంలో సుమారు 300 మంది ప్లాట్ యజమానులు పాల్గొని అందరూ ముక్తకంఠంతో ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని అంటుంటే రెవెన్యూ అధికారుల దౌర్జన్యాలను మాత్రం తీవ్రంగా ఖండిస్తూ సమస్య పరిష్కారం అయ్యేవరకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండి రెవెన్యూ అధికారులపై న్యాయ పోరాటం చేస్తామని తీర్మానించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రెటరీ ప్రసాద్ దుగ్యాల, ఉపాధ్యక్షులు రంగారావు, జాయింట్ సెక్రెటరీలు రామచంద్రారెడ్డి, ప్రవీణ్ కుమార్, సొసైటీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, దిలీప్ కుమార్, నవీన్, యాదగిరి చారి ,శ్రీనివాసరావు లతో పాటు మల్లారెడ్డి నగర్ కాలనీ మహదేవపురం కాలనీవాసులు సుమారు 300 మంది ప్లాట్ యజమానులు పాల్గొనడం జరిగింది.

## మృతిని కుటుంబన్నీ పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



గట్టుప్పల.ఆగస్టు 15.వార్త వేదిక సూర్య

మండల కేంద్రనికి చెందిన ధనలక్ష్మి సహకార చేనేత సంఘ సెక్రటరీ దోర్నాల నారాయణ కుమారుడు దోర్నాల ప్రశాంత్ ఇటీవల ప్రమాదానికి గురై మరణించడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసంలో ప్రశాంత్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ వారి సభ్యులను పరామర్శించారు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గట్టుప్పల.ఆగస్టు 15.వార్త వేదిక సూర్య:



మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాములు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హిమబిందు, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సంపత్, తో పాటు ఏడు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో సర్పంచ్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.వేడుకల్లో డిప్యూటీ తహశీల్దార్ రమాకాంత్ రెడ్డి,ఎంపిఓ సునీత,ఏఎస్ఐ ముత్యం రెడ్డి,ఎంఈఓ అమృత దెవి,స్థానిక సర్పంచ్ నామని జగన్నాథం చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం,నామని శివరమ్, ఉప సర్పంచ్ లు రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతులు అందజేత

గట్టుప్పల.ఆగస్టు15.వార్త వేదిక సూర్య:

లైట్ అంఢ్ లైఫ్ యూత్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ పతాకాన్ని జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీల్లో గెలిచిన వారికి షీల్డ్స్ బహుమతులు బహుకరణ, అందజేశారు. కార్యక్రమంలో , యూత్ సభ్యులు దోర్నాల వినయ్, నేలంటి రాజు, భీమగాని సుభాష్ ,చేరిపల్లి ప్రభాకర్, ఈడం విజయ్,ప్రసాద్, నామాని జీవన్, వెంకటేష్ ,అప్పం. భాస్కర్, పున్న.మల్లేశ్, నరేందర్ ,గంజి సురేష్, గుర్రం శ్రీనివాస్, దోర్నాల కుమారస్వామి, గౌతం పాల్గొన్నారు

# నిలిచి గెలిస్తేనే ఘనత..



- ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

**- హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

రాజేంద్రనగర్, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :

జీవితం ఎంతో విలువైనదని, ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ఆత్మహత్యకు పాల్పడకుండా ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని ముందుకు సాగాలని హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. వైఫల్యాలకు కుంగిపోకుండా వాటిని అధిగమించి జీవితంలో నిలిచి గెలిచినప్పుడే నిజమైన విజయాన్ని సాధించినట్లవుతుందని అన్నారు. హన్మకొండలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆత్మహత్యల నివారణ కమిటీ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు గత 20 ఏళ్లుగా తెలంగాణలో ఆత్మహత్యల నివారణకు చేస్తున్న కృషిని అభినందించారు. ఇప్పటివరకు 28 మంది ప్రాణాలను కాపాడటం అభినందనీయమన్నారు.ఇటీవల పోలీసు శాఖలో చోటుచేసుకుంటున్న ఆత్మహత్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీసులతో పాటు వివిధ వర్గాల ప్రజలకు ఆత్మహత్యల నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.కష్టాల్లో ఉన్నవారికి 'మేమున్నాం' అనే భరోసా ఇవ్వాలి : ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.. ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల సమాజం సానుభూతి, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. వారికి మానసిక ధైర్యాన్ని అందిస్తూ "నువ్వు ఒంటరివి కాదు.. మేమున్నాం" అనే భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి తన ముందున్న మార్గాలన్నీ మూసుకుపోయినట్లు అనిపించినప్పుడు ఆత్మహత్య ఆలోచనలు కలగవచ్చని తెలిపారు. అలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు అండగా నిలిచి ధైర్యం చెబితే ప్రమాదకర పరిస్థితుల నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ఆత్మహత్యల నివారణ కమిటీ సభ్యుడు రాంపెల్లి లింగమూర్తి మాట్లాడుతూ.. ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని స్పష్టం చేశారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వైఫల్యాలు, ఒత్తిళ్లు శాశ్వతం కాదని, వాటిని అధిగమించేందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజం బాధితులకు అండగా నిలవాలని సూచించారు.



# నాగర్‌కర్నూల్




## జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):



మహబూబ్‌నగర్ జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ జెండాను ఆవిష్కరించగా, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను ప్రదర్శించారు.

కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త , ఎస్పీ జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, భూత్పూర్ చైర్మన్ బాల్ కోటి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జడ్చర్ల కొత్త బస్టాండ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):



జడ్చర్ల కొత్త బస్టాండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో జయరాజు, రవీంద్రనాథ్, విజయ్ కుమార్, శివరాములు, రాధాకృష్ణ, ఇక్బాల్, సెక్యూరిటీ సిబ్బంది లింగంపేట నరసింహులు, కావాలి పరశు రాములు తదితరులు పాల్గొన్నారు. ప్రయాణికులు సైతం కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ప్రొఫెసర్ జి. సుకన్య

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):




బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), జడ్చర్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో సత్యం, అహింసా మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమం సాగిందని తెలిపారు.

ఎన్‌సీసీ దేశభక్తి, క్రమశిక్షణకు ప్రతీక అని, కళాశాల పూర్వ విద్యార్థులు అగ్నివీర్, నేవీ, ఆర్మీ తదితర రక్షణ రంగాల్లో ఉద్యోగాలు సాధించి దేశ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్‌సీసీ విద్యార్థులు కూడా వారి స్ఫూర్తితో దేశ సేవకు ముందుకు రావాలని సూచించారు.

అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్‌సీసీ విద్యార్థులకు ర్యాంకులు, ప్రశంసా పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ సుకన్య సూచించారు.

కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అకడమిక్ కోఆర్డినేటర్ రాఘవేంద్ర రెడ్డి, కంట్రోలర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నాం





## జిల్లా ఎస్పీ డి. జానకి.. డీఐజీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య)

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జోన్--7 జోగులాంబ డీఐజీ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయం,మహబూబ్‌నగర్ ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. జానకి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో సురక్షిత, నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, ఏఓ రుక్మిణీ బాయి, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లికి అభివృద్ధి వరాలు.. సంక్షేమానికి పెద్దపీట





మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్,పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. భూ భారతి ద్వారా 223 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 53,763 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 4,586 ఇళ్లు మంజూరు కాగా 797 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు.

రైతు సంక్షేమంలో భాగంగా 29,683 మంది రైతులకు రూ.299.34 కోట్ల రుణమాఫీ, 1,27,151 మంది రైతులకు రూ.144.93 కోట్ల రైతు భరోసా అందించినట్లు వెల్లడించారు. 21,806 మంది రైతుల నుంచి 12.58 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రూ.298.21 కోట్లకు పైగా చెల్లించినట్లు తెలిపారు.

మహిళల సంక్షేమంలో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్, ఇందిరా మహిళా శక్తి పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గృహజ్యోతి కింద 58,298 కుటుంబాలకు 15.41 లక్షల జీరో బిల్లులు జారీ చేసినట్లు తెలిపారు.

విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, విద్యార్థులకు అవార్డులు అందజేశారు. మహిళా సంఘాల సమాఖ్యకు రూ.91.56 కోట్ల చెక్కును అందించారు.

కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూత్పూర్ మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..





మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):

భూత్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) జాతీయ జెండాను ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 1కోటి 06 లక్షల 28 వేల 092 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు ఆహార భద్రతను మరింత పటిష్టం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా స్మార్ట్ రేషన్ కార్డులు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల కడుపు నింపడం, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## టచ్ అనాథ ఆశ్రమం, అప్పన్నపల్లి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ వార్డులో ఉన్న టచ్ అనాథ ఆశ్రమం, అప్పన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుమ్మల శ్రీను ముదిరాజ్ తో పాటు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, ఆశ్రమ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## ఎస్.టి కాలనీ శేషమ్మ గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 15 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డు ఎస్.టి కాలనీ శేషమ్మ గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ జెండా కు గౌరవ వందనం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులకు

బహుమతులు, చాక్లెట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ చంద్రకళ,ఆశ వర్కర్ జ్యోతి, యాదమ్మ, రజిని విద్యార్థుల తల్లిదండ్రులు షబానా, పేరం రేణుక, సుభాష్, విద్యార్థులు ముస్కాన్, హ్యాపీ, ప్రణీత్, ప్రదీప్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సిలర్మియాగూడెం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 15 (వార్తా వేదిక సూర్య )



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిలర్మియాగూడెం ప్రాథమిక పాఠశాలలో గ్రామపంచాయతీ లో శనివారం దేశభక్తి ఉత్సాహంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎర్రమాద కవిత నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జాతీయ జెండా ను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు నృత్యం చేసి అలరించారు. ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, చాక్లెట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుడు మధుబాబు, సర్పంచ్ కొత్తపల్లి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ లోడంగి లక్ష్మీ, మాజీ ఎం.పి.టి.సి లోడంగి వెంకన్న గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):





మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ కార్యాలయం పరేడ్ గ్రౌండ్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ), జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి జానకి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాకు అభివందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి పోలీసు సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను తిలకించారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను, శకటాల ప్రదర్శనను మంత్రి, ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి.

పోలీసు పరేడ్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తదనంతరం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి జానకి ప్రశంసాపత్రాలు, పురస్కారాలు అందజేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 88
ఆదివారం 16 ఆగష్టు 2026



## మహబూబ్‌నగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):



మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ హరిప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బిక్కరి అనిత, భూత్పూర్ చైర్మన్ బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య):



నవాబుపేట మండలం లింగంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నకిష్టయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా టైలరింగ్‌లో లోయర్ గ్రేడ్ పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు సౌజన్య, పల్లవిలను అభినందించారు. ఈ సందర్భంగా క్రాఫ్ట్ టీచర్‌ను కూడా అభినందించారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఏఏపీసీ చైర్మన్ లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ శ్రీను, ఉపసర్పంచ్ బంటు పాండు, ఉపాధ్యాయులు జయరాజ్, అయ్యుబ్, రతన్‌సింగ్, సిద్ధాంతి, పీఈటీ గాయత్రి, బాలమణి, అనురాధ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల వారి పెళ్లికి రూ.11 వేల ఆర్థిక సాయం...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య ):



తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా జీవనం సాగిస్తున్న పిట్టల జ్యోతి, పిట్టల కుమార్‌కు జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన చించోడ్ అభిమన్యు రెడ్డి అండగా నిలిచారు.

కుమార్ చెల్లెలు పిట్టల జ్యోతి వివాహం సందర్భంగా తనవంతు సహాయంగా రూ.11,000 ఆర్థిక సాయం అందించారు. పిట్టల కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా బాలానగర్ గ్రామపంచాయతీలో వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ కష్టపడి జీవనం సాగిస్తున్నారు.

తల్లిదండ్రులు లేకపోయినా కష్టాలను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్న కుమార్ కుటుంబానికి, చెల్లెలి వివాహ సమయంలో అభిమన్యు రెడ్డి అందించిన ఆర్థిక సహాయం ఎంతో అండగా నిలిచింది.

కష్టకాలంలో తమకు అండగా నిలిచి, చెల్లెలి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన చించోడ్ అభిమన్యు రెడ్డికి పిట్టల జ్యోతి, పిట్టల కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మీ చేయి వారి జీవితాల్లో వెలుగయ్యింది..!

మానవత్వం చాటిన నాయకుడికి వందనాలు..!

# కలెక్టరేట్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం ఉదయం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులు తదితర రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందిస్తూ పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

వందేమాతరం గీతాలు ఆలపించిన విద్యార్థినులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారికి నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి పేర్లను అడిగి తెలుసుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా ఫొటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవసహాయం, డీఆర్వో పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెగిన యువకుడి కుడి చేయి.. సర్జరీ ద్వారా తిరిగి అతికించిన డాక్టర్లు



**లక్నో:** ఒక యువకుడి కుడి చేయి యంత్రంలో ఇరుక్కుపోవడంతో మణికట్టు వరకు తెగిపోయింది. అయితే తెగిన చేతితో సహా అతడ్ని వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు ఏడు గంటలకుపైగా సర్జరీ నిర్వహించారు. తెగిన చేతిని విజయవంతంగా పూర్తిగా అతికించారు. (ఇశీష్శీతీం =మ్ఘుఎష్ట్ర ాూఎజూబ్ఖ్వస ఝఅస) ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. హాపూర్‌కు చెందిన 18 ఏళ్ల యువకుడు, ఘజియాబాద్‌లోని ఒక నిర్మాణ సంస్థలో పనిచేస్తున్నాడు. జూలై 21న నిర్మాణ స్థలం వద్ద యంత్రంలో అతడి కుడి చేయి ఇరుక్కున్నది. అది నుజ్జుకావడంతో పాటు మణికట్టు వరకు తెగిపోయింది.

**కృత్రిమ అవయవాలు**

కాగా, తెగిన చేతితో పాటు ఆ యువకుడిని వెంటనే ఘజియాబాద్‌లోని యశోద మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో అత్యవసర విభాగంలో అడ్మిట్ చేసి చికిత్స అందించారు. ప్లాస్టిక్, పునర్నిర్మాణ సర్జన్ డాక్టర్ శోభిత్ శర్మ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బ్రజేష్ కౌష్లే నేతృత్వంలోని బృందం ఆ యువకుడికి అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. తెగిన కుడి చేయి యంత్రంలో తీవ్రంగా నలిగిపోవడంతో ఆపరేషన్ కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో వైద్యులు ఏడు గంటలకుపైగా శ్రమించి సర్జరీ చేశారు.

**ఫిజియోథెరపీ సేవలు**

మరోవైపు మొదట విరిగిన మణికట్టు ఎముకను డాక్టర్లు స్థిరీకరించారు. మైక్రోసర్జికల్ పద్ధతుల ద్వారా ధమనులు, సిరలను తిరిగి కలిపారు. ఆ తర్వాత దెబ్బతిన్న నరాలు, మృదు కణజాలాన్ని సరిచేశారు. రోగి అప్పటికే కొంత రక్తాన్ని కోల్పోవడంతో రక్తాన్ని కూడా ఎక్కించారు. తిరిగి అతికించిన చేతికి రక్త ప్రసరణను కూడా వైద్యులు పునరుద్ధరించారు.

కాగా, సంక్లిష్ట శస్త్రచికిత్స తర్వాత ఆ యువకుడు కోలుకున్నాడని, ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యాడని వైద్యులు తెలిపారు. అయితే పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. వేళ్లలో కదలిక, స్పర్శ క్రమంగా తిరిగి వస్తాయని అన్నారు. చేతిలో బలం, పట్టు తిరిగి పొందడానికి ఫిజియోథెరపీ వంటివి అవసరమని వివరించారు. తెగిన చేతిని, అతడిని సకాలంలో సరైన వైద్య సదుపాయాలు ఉన్న ఆసుపత్రికి తీసుకురావడం వల్లనే సర్జరీ ద్వారా తిరిగి అతికించడం సాధ్యమైందని డాక్టర్లు వెల్లడించారు.

# స్థానికులు చెప్పినా వినని డ్రైవర్..


## కాలువలో కొట్టుకుపోయిన వ్యాన్.. 9 మంది మృతి



**రాజ్‌గఢ్ :** ఒక వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం ఏకంగా 9 మంది ప్రయాణికుల ప్రాణాలు తీసింది. 11 మంది ప్రయాణికులతో వెళ్తున్న వ్యాన్ కాలువలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 9 మంది మరణించగా, ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలోని సారంగపూర్ పట్టణ పరిధిలో సోమవారం ఉదయం 9.00 గంటలకు జరిగింది. మధ్యప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అనేక చోట్ల నదులు, కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. సారంగపూర్ పట్టణ పరిధిలోని పడానా బైపాస్ మార్గంలో ఒక కాలువ ఉంది. భారీ వర్షాల కారణంగా ఈ కాలువ సోమవారం ఉప్పొంగింది.

దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. కాలువకు రెండు వైపులా స్థానికులు, కొందరు అధికారులు కూడా ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. ఇదే సమయంలో ఒక వ్యాన్ ఈ మార్గంలో వచ్చి కాలువ దాటేందుకు ప్రయత్నించింది. దీంతో అక్కడ ఉన్న స్థానికులు అది సాధ్యం కాదని వ్యాన్ డ్రైవర్‌కు చెప్పారు. కాలువలో నీరు ఉప్పొంగుతోందని, వ్యాన్‌తో వెళ్తే ప్రమాదం అని, కొట్టుకుపోయే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు. అప్పటికే ఆ వ్యాన్‌లో 11 మంది ప్రయాణికులున్నారు. కానీ, ఆ వ్యాన్ డ్రైవర్ వారి మాటల్ని వినిపించుకోలేదు. ఎంత ఉప్పొంగినా కాలువ దాటగలననే మూర్ఖత్వంతో వ్యాన్‌ను కాలువలోంచి పోనిచ్చాడు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత భారీగా వస్తున్న నీటి వేగానికి ఆ వ్యాన్ కాలువలో కొట్టుకుపోయింది. స్థానికులు చూస్తుండగానే, క్షణాల్లో వ్యాన్ నీటిలో పడి కొట్టుకుపోసాగింది. ఈ క్రమంలో అందులోని ఇద్దరు ఎలాగోలా బయటపడి, తమనుతాము రక్షించుకున్నారు.

వెంటనే గమనించిన స్థానికులు కూడా ఈ ఇద్దరితోపాటు మిగతావారిని రక్షించే ప్రయత్నం చేశారు. తమ ప్రాణాలకు తెగించి స్థానికులు.. తాళ్లతో వారిని గాలించే ప్రయత్నం చేశారు. ఇద్దరిని ఒడ్డుకు చేర్చగలిగారు. అప్పటికే వ్యాన్ చాలాదూరం కొట్టుకుపోయింది. వ్యాన్‌లోని 9 మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ బృందాలు, స్థానికుల సహాయంతో తొమ్మిది మంది మృతదేహాల్ని వెలికితీశారు. వ్యాన్‌ను కూడా బయటకు తీసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సారంగపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ మాట వినిపించుకోని డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.



మహబూబ్‌నగర్



## 90 మంది విద్యార్థులకు సర్పంచ్ కానుక..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య ):

మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాఘవేందర్ యాదవ్ విద్యార్థుల పట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న 90 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో కానుకగా స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు.

విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారిలోని క్రీడా ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో సర్పంచ్ చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం సొంత నిధులు వెచ్చించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రాఘవేందర్ యాదవ్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్, ఉపసర్పంచ్ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ యాదయ్య, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో 80 వా స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో తబితా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన బాధ్యత ఉందని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్, ఎలక్షన్ డీ టి కిరణ్, ఆర్ ఐ మాసూమ్, సతీష్, ప్రసాద్, అనసూయ, సాయి,కాజా, అటెండర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న పూర్వ విద్యార్థులు

### విద్యనభ్యసించిన పాఠశాలకు 2 లక్షల67 వేల 100 రూపాయల విరాళం

నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ 2000-2001 లో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉదారతను చాటుకున్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాల ప్రిన్సిపాల్ ఫాతిమారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు బీరప్ప ల సమక్షంలో పూర్వ విద్యార్థులు రంజిత్, రాకేష్ విల్సన్ నరేష్ ,శశి, రజా, రషీద్, నవీన్, రావణ్ లు ఈ చెక్కును అందజేశారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో చదువుకొని అన్ని రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం నిధులు సమకూర్చి అందించడం పట్ల పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యాభిమానులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

## గాంధీ పార్క్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాగర్‌కర్నూల్ ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య )



నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని గాంధీ పార్క్‌లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు.

అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఐక్యత, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్స్ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల మధ్య గాంధీ పార్క్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఆగస్ట్ 15 వార్తా వేదిక సూర్య :** 80వ, భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్య అతిధి హోదాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ప్రియమైన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరుల కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయమూర్తులకు, అధికారులు, ఉద్యోగులకు, కర్షకులు, కార్మికులు, పాత్రికేయులు, విద్యార్థినీ విద్యార్థులకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్ట స్థానం ఉంది. సుమారు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజు ఇది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. వారి త్యాగాలకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం మనమందరం ఐక్యంగా పనిచేద్దాం. పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం కృషి చేద్దాం.





ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమశీ కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక":

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"ను నిర్వహిఒంచింది . పరిశుభ్రత, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతులు, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సత్వర పరిష్కారాలు అందించటం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని విస్తరించడంతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని చేపడుతోంది. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఎలిమెంటరీ స్కూళ్ల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్యను మరింత చేరువ చేస్తోంది. ప్రజల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు బీమా రక్షణ కల్పించే పథకాన్ని కూడా ప్రవేశపెడుతోంది. ఈ కార్యక్రమాలు ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు, పేద కుటుంబాల ఆర్థిక భద్రతను బలోపేతం చేసే ముఖ్యమైన చర్యలుగా నిలుస్తాయి. మహాలక్ష్మి పథకం: మన జిల్లాలో ఇప్పటివరకు =జ బస్సులలో 2 కోట్ల 50 లక్షల మహిళా ప్రయాణికులకు 131 కోట్ల 78 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత మరియు వంట గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు =ా+ సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 28 వేల 282 మందిని మహాలక్ష్మి పథకం క్రింద అర్హులు గా గుర్తించి, 8 లక్షల 9 వేల 387 సిలిండర్ల ను అందచేసి 25 కోట్ల 91 లక్షల రూపాయల సబ్సిడీ మొత్తమును వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. గృహజ్యోతి పథకం: గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 135 కోట్ల 52 లక్షల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 52 వేల 733 మంది వినియోగదారులకు మార్చి 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది. దేశభక్తిపై విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. విధులలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీ వాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ ,జడ్పీ సి ఈ ఓ శోభారాణి జిల్లా అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**భువనగిరి టౌన్ ఆగస్టు 15, వార్త వేదిక సూర్య**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, విప్లవకారులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి




ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, కొప్పుల యాదిరెడ్డి, కదూరి అచ్చయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దాశరథ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్, పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, మేడి కోటేష్, లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే చీర్క సురేష్ రెడ్డి, నాగు వినోద్ కుమార్, కౌన్సిలర్లు వంగేటి సూచిరిత, తుమ్మల యాస్మిన్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు పసులది రాంచందర్ ముదిరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమార్, పట్టణ నాయకులు ఉమాశంకర్, రమేష్, కానుకుంట్ల, మట్ట ఆంజనేయులు, యాసాని శ్రీనివాస్, పడమటి మాణిక్యం రెడ్డి, మాటూరి అనిల్, రావుల సంతోష్, నాగరాజు, పృథ్వి, పవన్, పల్లెపాటి వేణు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు నర్ల నర్సింగ్ రావు, చందుపట్ల వెంకటేశ్వరరావు, కుల బిక్షపతి, బండారి లోకేశ్వర్, తదితరులు పాల్గొన్నారు



# యాదాద్రి భువనగిరి

## ట్రినిటీ హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**చౌటుప్పల్ ఆగస్టు 15 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ట్రినిటీ హైస్కూల్లో ఈరోజు 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల జెండా ఆవిష్కరించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినా సందర్భంగా 8వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా చేశామని మరియు భారతదేశ స్వాతంత్రం కొరకు తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడిన యోధుల అమరవీరుల గురించి ఒకసారి స్మరించుకోవాలని అన్నారు అనంతరం విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు మరియు యోగ విన్యాసాలు పిరమిడ్ ఆకారం చేశార ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- శ్రీరామ్ సేవా కమిటీ వ్యవస్థాపకులు అధ్యక్షులు దశరథ్**



**మహబూబ్నగర్ ఆగస్టు 15 వార్తా వేదిక సూర్య :** శ్రీరామ్ సేవా కమిటీ వ్యవస్థాపకులు ఒ అధ్యక్షులు దశరథ్ ఆధ్వర్యంలో ఘనంగా80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు దశరథ్ మాట్లాడుతూమన దేశానికి ఎంతో గర్వకారణమైన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించింది. అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదు. ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, విద్య, అభివృద్ధి, గౌరవం మరియు న్యాయం అందేలా మనం కలిసి పనిచేయడం కూడా నిజమైన స్వాతంత్ర్యం వాక్యానిచ్చారు. యువత దేశ భవిష్యత్తు యువత విద్యతో, క్రమశిక్షణతో, సేవాభావంతో ముందుకు సాగితే మన భారతదేశం మరింత బలమైన దేశంగా ఎదుగుతుంది మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, మన ఐక్యతను చాటుతూ ముందుకు సాగాలి. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా మనమంతా భారతీయులమనే భావనతో జీవించాలి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన గ్రామం, మన సమాజం, మన రాష్ట్రం, మన దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిస్తూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గోపాల్, రఘు, రెడ్యా, హీర్య, రాజు, మల్లేష్, సైదు, శ్రీరామ్, లక్ష్మణ్,తాండ ప్రజలు మహిళలు, యూత్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రతిభావంతులకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానం



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన దీగోజు విష్ణు,యాస సుధాకర్ రెడ్డి లకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో, స్థానిక అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. గ్రామీణ విద్యార్థుల చదువుకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థులు మరింతగా కష్టపడి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భువనగిరి రూరల్ ఆగస్ట్ 15, వార్త వేదిక సూర్య :** భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లి పాల వారోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, గాంధీ చౌరస్తా, వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎమ్ పి యు పి పాఠశాలలోని కళాతోరణంలో ప్రత్యేక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, పాఠశాల శాశ్వత దాత, సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా దేశ ప్రజలంతా జరుపుకునే గొప్ప పండుగ స్వాతంత్ర్య దినోత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఏఏపీసీ చైర్మన్ వరిగంటి రమ్య, వైస్ చైర్మన్ బొమ్మారపు అనురాధ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహమ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం, ఎఫ్ఏ పల్లెపాటి రామస్వామి, అంగన్‌వాడీ టీచర్ ఊర్మిళ, ఆశ కార్యకర్త అరుణ, గ్రామ పెద్దలు, పురప్రముఖులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేలపట్ల చేనేత సహకార సంఘంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- సహకార సంఘం నూతన వెబ్‌సైట్ ప్రారంభం**

**చౌటుప్పల్ ఆగస్టు 15 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో చేనేత సహకార సంఘం ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ జాతీయ జెండాను పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం నేలపట్ల చేనేత సహకార సంఘం నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. చేనేత కార్మికులు, సంఘ సభ్యులు, ప్రజలకు సహకార సంఘం కార్యకలాపాలు, చేనేత ఉత్పత్తులు, సంఘ కార్యక్రమాలు, సభ్యుల వివరాలు మరియు ఇతర సమాచారాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వసంత నాగేష్ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు కూడా పాల్గొని చేనేత సహకార సంఘం అభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు కోడం రాములు, కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, ముఖ్య సలహాదారు గుర్రం గోవర్ధన్, డైరెక్టర్ పి. కిరణ్, మాజీ కార్యదర్శి గుర్రం కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సప్పిడి సంజీవరెడ్డి, గుర్రం వేణు, మాజీ ఉపాధ్యక్షులు రవ్వ పాండరీ, మాజీ డైరెక్టర్ ఎన్నో రమేష్, గుర్రం నరసింహ, మాజీ డైరెక్టర్ గుర్రం యాదగిరి, గుర్రం సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ భారత బాలరాజ్, మాజీ అధ్యక్షులు గుర్రం రామచంద్రం, సంగిచెట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రామన్నపేట ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన శ్రీమతి జి. సబిత, సీనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శ్రీమతి వి. రత్నకుమారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, శ్రీ డి. సత్తయ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి, శ్రీ ఎం.ఎ. మజీద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ యడసు యాదయ్య, బార్ అసోసియేషన్ కార్యదర్శి, శ్రీ ఎస్. శ్రవణ్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (=ా+ా), బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మరియు మూడు న్యాయస్థానా లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.



న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు, న్యాయపాలన మరియు ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపు నిచ్చారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తి మరియు స్నేహభావాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## పుట్టినరోజు వేడుకలో సేవా స్ఫూర్తి.. ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల బహూకరణ

**- ఎలుక రాజు ఉపేందర్ చిన్న కొండూరు**

**సిపిఎం పార్టీ నాయకులు**

**చౌటుప్పల్ ఆగస్టు 15 వార్తా వేదిక సూర్య :** చిన్నకొండూరు: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా సీపీఎం నాయకులు ఏలుకరాజు ఉపేందర్ చిన్నకొండూరు ప్రాథమిక పాఠశాలకు కుర్చీలను బహూకరించారు. పుట్టినరోజు వేడుకను సేవా కార్యక్రమంగా నిర్వహించి, విద్యార్థులకు ఉపయోగపడేలా పాఠశాలకు అవసరమైన కుర్చీలు అందించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఏలుకరాజు ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న చిన్నకొండూరు ప్రాథమిక పాఠశాల భవనాన్ని తొలగించి, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంలో విద్య అందేలా నూతన పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వేముల రమాదేవి, కే శిరీష, ఏ క్రాంతి, మారుపాక భాస్కర్, చైర్మన్ గడ్డం మంజుల సత్తయ్య, చెరుకు రమేష్ గౌడ్, తిగుళ్ల బిక్షపతి, మరియు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జై భీమ్ సేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**వలిగొండ; ఆగస్టు 15 ( వార్తావేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో జై భీమ్ సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమాల రత్నయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృధ్వి, గ్రామపంచాయతీ సెక్రటరీ నవనీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ సలిగంజి మణెమ్మ, ఆశా నీరజ ,వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు,జై భీమ్ సేన సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 15 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్,స్కూల్ చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజ్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని చదువులోనూ, క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,యాదగిరి,రజిత, వైష్ణవి, విజయ, మెహరాజ్, అశ్విని, లావణ్య, మౌనిక, గౌతమి, భవాని, అఖిల, అనుష, ఉమ, సిందూజ,విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 88 || ఆదివారం ఆగస్టు, 16, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# పారదర్శకమైన పాలన అందించడానికే స్మార్ట్ కార్డుల పంపిణీ

**- సంక్షేమ రంగాలకు భారీగా నిధులు అందజేస్తున్న ప్రభుత్వం**

**- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), ఆగస్టు 15 వార్తా వేదిక సూర్య :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,ె ఒవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి తో కలసి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లడుతూ.. ప్రజలకు భద్రత తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 2,51,513 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు భారీగా నిధులను మంజూరు చేస్తున్నది. ఏప్రిల్-2025 మాసము నుండి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతు ఒదన్నారు. మొత్తం 5034 టన్నులకు గాను కిలోకు రూ.49.11 పైసలు చొప్పున మొత్తం రూ.24,73,20,420/- ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ 2026 మూడు నెలలకు గాను ఒకేసారి రేషన్ పంపిణీ చేయుటకై 15,104 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించడం జరిగిందన్నారు. దీనికిగాను మొత్తం రూ.74,19,61,260/- ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరంటు, సబ్సిడీ గ్యాస్ సిలెండర్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదని , ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి గారు ఒక గొప్ప ఆలోచన చేసి ముఖ్యమంత్రి ఏ బియ్యం అయితే తింటున్నారో అవే బియ్యం ప్రతి పేద కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడంతో కడుపు నిండా అన్నం తినడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ...రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించడం ఎంతో మేలు అని అన్నారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరికీ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాల వారి కోసం మీ సేవ కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం దుర్వినియోగం కాకూడదనే ఉద్దేశంతో టీ-రేషన్ యాప్ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల,ఆర్డీవోలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం**



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 15, వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక సంఘం 31వ వార్డులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వార్డు ప్రజలు, సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కౌన్సిలర్ ఘనంగా సన్మానించారు. వారి సేవలను అభినందిస్తూ, వార్డు పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు సేవలు కొనసాగించాలని కోరారు. అదేవిధంగా, సమాజానికి విలువైన సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లను కూడా కౌన్సిలర్ సన్మానించారు. చిన్నారుల సంరక్షణ, విద్యాభివృద్ధి, పోషణ తదితర రంగాల్లో వారు అందిస్తున్న సేవలను అభినందించారు. సమాజానికి వారు చేస్తున్న సేవలను వార్డు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింహ నాయక్, బానోత్ సోమ్లా నాయక్, రెడబోయన శంకరయ్య, బానోత్ జానయ్య, తాడూరి సత్తయ్య, నర్సింహ, బానోత్ భీమ, అక్రం, బానోత్ సంతోష్, మన్సూర్, బానోత్ నరేంద్ర, జగదీష్, సైదుల్, బానోత్ లలిత, బానోత్ సరోజ, బానోత్ జ్యోతి, శ్రీలత, ఉదయ్ భాను, తాడూరి తల్లిదండ్రులు, గోవర్ధన్, సంపత్, సీను, చిన్న, భార్గవ్, వంశీ, సతీష్ నాయక్, సాయి, మైసయ్య పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 15 (వార్త వేదిక సూర్య):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఐడిఓసి ఆవరణలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక, టి.జీూజ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి ,కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సేవా పతకాలతో పోలీస్ సిబ్బందికి ఘన సత్కారం



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 15 వార్త వేదిక సూర్య :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు పోలీస్ సిబ్బందిని ప్రతిష్టాత్మక సేవా పతకాలతో సత్కరించారు. ప్రజలకు సేవలందించడంలో విశేష కృషి, అంకితభావం, క్రమశిక్షణ, విధి పట్ల నిబద్ధతను గుర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను అందజేశారు. ఉత్తమ సేవా పతకం హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. యాదగిరి -- ఆలేరు పోలీస్ స్టేషన్ సేవా పతకాలు: ఎస్ఐ తకియుద్దీన్ -- రాజాపేట పోలీస్ స్టేషన్ , హెడ్ కానిస్టేబుల్ హబీబుద్దీన్ -- క్లూస్ టీమ్, హెడ్ కానిస్టేబుల్ రాములు -- డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్, భువనగిరిహెడ్ కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి -- డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్, భువనగిరి కానిస్టేబుల్ రమేష్ -- డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్, భువనగిరి అవార్డులు అందుకున్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఘూ అభినందించారు. విధి నిర్వహణలో వారు కనబరిచిన అసాధారణ ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ప్రశంసించారు. ఇలాంటి పురస్కారాలు పోలీస్ సిబ్బందిలో మరింత స్ఫూర్తిని నింపడంతో పాటు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. సేవా పతకాలు అందుకున్న సిబ్బందికి యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

## అలీనా కుటుంబానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్థిక సాయం



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 15, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలోని బాగాయత్ పాఠశాలలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి పడి మృతి చెందిన విద్యార్థిని అలీనా కుటుంబాన్ని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా అలీనా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలీనా కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందించారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు.స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలువర్తిలో మహా రక్తదాన శిబిరం

**- హాజరైన సీఐ, ఎంపీడీవో, ఎస్సై**



**వలిగొండ: ఆగస్టు 15 ( వార్తా వేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట సీఐ రవి, స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ వెలువర్తి గ్రామంలో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యూత్ అసోసియేషన్ సభ్యులకు అదేవిధంగా రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడే 32 మంది రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సమాజానికి అవసరమయ్యే ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ వచ్చే తరం యువతకు ఆదర్శప్రాయంగా ఉండాలని అభినందించారు. ఈ రక్తదాన శిబిరాన్ని యాదాద్రి తలసేమియా బ్లడ్ సెంటర్ భువనగిరి, యశోద హాస్పిటల్ మలక్ పేట్ డాక్టర్లచే హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గౌరవాధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లం నరేష్, దాసబోయిన వెంకట్, బూడిద రాజు, ఉపాధ్యక్షులు వేముల మణికాంత్, ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేష్, కార్యదర్శి మల్లం మహేష్, మల్లం భాను, బుడిగె బాలకృష్ణ, ఇంజమూరి శేఖర్, కూచిమల్ల శ్రీకాంత్, ఎడవల్లి విజయ్, కూచిమల్ల నాగేంద్ర, కోశాధికారి మల్లం సాయి, సంస్కృతి కార్యదర్శి మల్లం వెంకటేశం, బూడిద కిషన్ కూచిమల్ల కుమార్, సహాయకార్యదర్శి కలుకూరి మహేష్, సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, సెక్రటరీ జి. గిరిబాబు, మాజీ యూత్ అధ్యక్షులు ఎడవల్లి నరసింహ, బైరు సైదులు, తుమ్మల వెంకటరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల, కలుకూరి రాములు, కాసుల పెద్దలు, చెవ్వ వెంకటేశం, గుండు శేఖర్, కలుకూరి లక్ష్మణ్, ఎల్లయ్య, బూడిద బిక్షం, మల్లం హరిప్రసాద్, ఎడవల్లి జయప్రకాష్, శామల కొండల్ రెడ్డి, చెవ్వ మధు, చెముడాల మల్లేష్, బూడిద రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మోత్కూరు, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య):** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీల నాయకులు స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయం వద్ద తహాశీల్దార్ జ్యోతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలాజీ నాయక్ ,మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, పోలీస్ స్టేషన్ వద్ద సి.ఐ. వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ రవిచంద్ర రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, ఏసిఎస్ కార్యాలయం వద్ద ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, గ్రంధాలయం వద్ద చైర్మన్ కోమటి మత్స్య గిరి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రాచకొండ బాలరాజ్ గౌడ్ బి.ఆర్.ఎస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు పోన్నె బోయిన రమేష్ బిజెపి కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి, క్లాత్ మర్చంట్ ఉ రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆ సంఘం అల్లాడి సోమేశ్వర్ ఆవిష్కరించారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో



స్వాతంత్రం దినోత్సవం అన్ని పురస్కరించుకొని పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆ సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వంగరి రాములు, సంఘం ప్రధాన కార్యదర్శి గుండు ప్రసాద్, స్థానిక నాయకులు జిల్లా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు అవార్డుల ప్రధానం



**మోత్కూరు, ఆగస్టు 15 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంగా ( మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు (ఎం)) మండలాల తాలూకా పరిధిలో 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవకులుగా గుర్తించినట్లు పైలట్ లాధిలేని సోమేశ్వర్,ఈఎంటిలుగా తొంట భాస్కర్ లు తెలిపారు. 80వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసన మండలి చైర్మేన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,చేతుల మీదుగా ప్రశంస ప్రతం, అవార్డు అందుకున్నట్లు సోమేశ్వర్ భాస్కర్ తెలిపారు. శనివారం వారు మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ మోత్కూరు మండలానికి అనుసంధానంగా ఉన్న ఈ 4మండలాల ప్రజలకు ఎలాంటి అపద వచ్చిన తమ అంబులెన్స్ కాల్ రాగానే క్షణాలలో అక్కడికి వెళ్లి ప్రమాద బాధితులకు ప్రాణాలకు ప్రాథమిక వైద్యం అందించి సమీప ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డులతో ప్రజలకు మరింత రెట్టింపు సేవలు చేయాలని బాధ్యత పెంచిందని సోమేశ్వర్, భాస్కర్ చెప్పారు. తమకు అవార్డు రావడం పట్ల జిల్లా వైద్యాధికారి మనోహర్,108 జిల్లా కోఆర్డినేటర్ ధూపటి మహేష్ కుమార్ అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ పాల్గొన్నారని తెలిపారు.

# మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

**- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం**

**ముఖ్యఅతిథిగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మొలుగూరి రవి**



**రామన్నపేట ఆగస్టు 15 (వార్తావేదిక సూర్య ) :** రామన్నపేట 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు శ్యామల నాగరాజు బృందం సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మొలుగూరి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌లోని రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి అందిస్తున్న వైద్యం,హాస్పిటల్‌లో పెడుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు,సభ్యుల బృందాన్ని సీఐ అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండలం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శ్యామల నాగరాజు-సాక్షి డిజిటల్ న్యూస్,ఉపాధ్యక్షుడు కర్నె విజయ్-తొలి వెలుగు,ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్-వన్ నేషన్,సభ్యులు మహ్మద్ రిజ్వాన్-వార్త వేదిక సూర్య,రామన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరెంట్ వెంకటేశ్వర్లు,హాస్పటల్ నర్సింగ్ సూపరెంట్ తదితరులు పాల్గొన్నారు









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**